## అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం

### డిసిఒ శ్రీనివాస్ రావు



**ప్రజాపక్షం/నందిపేట్ :** నిజామాబాద్ జిల్లాలో సహకార వ్యవస్త పరిధిలో మంజూరైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు మూడు రోజులలో ప్రారంభిస్తామని జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లాలో సహకార వ్యవస్త పరిధిలో 405 కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర పౌరసర ఫరా అధికారులు మంజూరు చేశారని ఇందులో ఈ పాటికే 111 ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచినట్టు ఆయన చెప్పారు. వాతావరణంలో మార్పుల వల్ల అన్ని కేంద్రాలు ప్రారంభించలేదని అన్నారు. వర్షం పడితే ధాన్యం సకాలంలో ఎండదని అందుకే ఆలస్యం అవుతుందన్నారు. బోధన్, నిజామాబాద్ డివిజన్‌ల పరిధిలో 5 వేల సంచులు సామాగ్రి పంపినట్లు, తమది ధాన్యం కొనుగోలు బాధ్యత అని శ్రీనివాస్ రావు అన్నారు. పౌరసరఫరా శాఖ అధికారులు ధాన్యం తీసుకుంటారని, రైతులు తొందరపడవద్దని వర్షాలు తగ్గగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని చెప్పారు.

# 47 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** నిర్మల్ జిల్లాలోని 47 మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తులను దాఖలు చేయాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీ అబ్దుల్ రజాక్ తెలిపారు.ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1వ తేదీ నుండి 2027 నవంబర్ 30వ తేదీ వరకు (అనగా 01.12.2025 నుండి 30.11.2027) రెండేళ్ల కాలానికి వర్తిస్తాయి.దరఖాస్తులను స్వీకరించడానికి అక్టోబరు 18వ తేదీ వరకు గడువు ఉంది.దరఖాస్తుదారుల సౌకర్యార్థం సమాచార నిమిత్తం కార్యాలయంలో ఒక హెల్ప్ డెస్క్/సమాచార కేంద్రం ఏర్పాటు చేశారు.ఆసక్తిగల అభ్యర్థులు హెల్ప్ డెస్క్ నుండి దరఖాస్తు ఫారాలను ఉచితంగా తీసుకోవచ్చు ప్రతి దరఖాస్తుకు రూ.3,00,000(మూడు లక్షలు) చొప్పున నాన్ రిఫండబుల్ ఫీజు చెల్లించాలి.దరఖాస్తు రుసుమును డిమాండ్ డ్రాఫ్ట్(డిడి) లేద చలాన్ల రూపంలో "జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి,నిర్మల్ లేదా కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ తెలంగాణ ఎట్ హైదరాబాద్ పేరున తీయాల్సి ఉంటుంది.దరఖాస్తు వెంబడి ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు,మూడు(3) కలర్ పాస్‌పోర్ట్ సైజ్,ఫోటోలు తప్పనిసరిగి జత చేయాలి.ఒక వ్యక్తి ఎన్ని దుకాణాలకైనా,ఎన్ని దరఖాస్తులైనా వేయడానికి అవకాశం కల్పించారు.దరఖాస్తు ఫారాలను కలెక్టరేట్,నిర్మల్ లోని ఐడీఓసీ(ఐడిఓసి) భవనంలో,2వ అంతస్తు,రూమ్ నెం.13 లో ఉన్న జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో దాఖలు చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.మద్యం దుకాణాల లైసెన్సుల కోసం వచ్చిన దరఖాస్తులను అక్టోబర్ 23వ తేదీన జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో లాటరీ (డ్రా) పద్ధతిలో ఎంపిక చేస్తారు.




## పారిశుధ్య పనులు వేగవంతంగా చేయాలి



### కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులను మరింత వేగవంతంగా చేయాలని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలోని 34వ డివిజన్ గోదాం గడ్డలో పర్యటించారు. డివిజన్‌లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం డ్రైనేజిలను పరిశీలించి డ్రైనేజి కల్వర్టు నిర్మాణం, స్థానికంగా ఉన్న హనుమాన్ దేవాలయం ప్రహారీ గోడ నిర్మాణం పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోలు వెళ్లేలా చూడాలని, ప్రతి ఇంటి నుండి కార్మికులు తడి పొడి వేరు వేరుగా చెత్తను సేకరించాలని ఆదేశించారు. పరిసర ప్రాంతాలల్లో ఎక్కడ చెత్త వేయకుండా చూడాలని అన్నారు. ఎవరైనా చెత్త వేస్తే వారికి జరిమానాలు వేయాలన్నారు. ప్రధానంగా గార్బేజ్ పాయింట్లలో చెత్త పడకుండా జవానులు, ఎస్సైలు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలు

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏండ్లు అయిన సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం ఆయా శాఖల అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ఎలా అమలులోకి వచ్చింది? చట్టంతో ప్రజలకు ఉపయోగపడే వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం కింద ఎవరైనా ప్రభుత్వ కార్యాలయాల సమాచారం, ఉద్యోగుల విధులు, బాధ్యతలు తదితర సమాచారాన్ని తెలుసు కోవచ్చని స్పష్టం చేశారు. దేశ భద్రత, రహస్య ఇతర ఇబ్బందులు ఎదురయ్యే సమాచారం మినహా అన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి వివరాలు ఉండాలని తెలిపారు. ఎవరైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో వారికి సమాధానం ఇవ్వాలని సూచించారు.

తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సమాచారం ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం అంతా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.



# ఇవిఎం గోదాంను తనిఖీ చేసిన డిఆర్‌వో వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం / కరీంనగర్ :** జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయ సమీపంలో ఉన్న ఈవిఎం గోదాంను బుధవారం డిఆర్‌వో బి. వెంకటేశ్వర్లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులు, వివిప్యాట్ గదుల ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సిపిఐం పార్టీ మిల్కూరి వాసుదేవ రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ అలీ, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బిఎస్‌పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల సత్తా



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా జూనియర్ కళాశాలలో జిల్లా సాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో అండర్ 14విభాగంలో రామగుండం సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలురు పాఠశాల విద్యార్థిలు రామంచ సహ్రస 100 మీటర్ల, 200 మీటర్లు, 400, మీటర్ల పరుగు పందెంలో 600 మీటర్ల పరుగు పందెంలో అభిజ్ఞ సత్తా చాటగా అండర్17జిల్లా స్థాయి పరుగు పందెంలో శ్రీ వర్షిణి ,సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ మాధవి తెలిపారు.క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్, మాధవి పిడిపి ఈటి ఉపాధ్యాయులు సిబ్బంది బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు అథ్లెటిక్స్‌లో అత్యధిక పతకాలు సాధించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అంతేకాకుండా క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర, దేశంలో స్థాయిలోకి వెళ్లడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలను సాధించి రామగుండం పాఠశాలకు పేరు ప్రత్యేకతలు తీసుకురావాలని సూచించారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**ప్రజాపక్షం /మల్లాపూర్:** పార్టీ కోసం పరితపిస్తూ పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు నిరంతరం అండగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు ఆల్లెపు నరేష్ మహేష్ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగ స్వామి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శరత్, వివిధ నాయకులు, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మద్దెల పోశాలు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాంద్ర మల్లేష్ , అకోజ్ అశోక్ చారి,లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి



**ప్రజాపక్షం / కరీంనగర్ :** గార్బేజ్ పాయింట్స్‌తో పాటు నగర పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చెత్తను పడేసిన జరిమానాలు విధించడం జరుగుతుందని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరంలో బుధవారం రోజు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బంది, పరిసరాల్లో చెత్త వేసిన పలు దుకాణాలకు జరిమానాలు విధించారు. నగరంలోని ఫారెస్ట్ సమీపంలో గల ఫ్రూట్ దుకాణాలతో పాటు అపరిశుభ్రత పాటిస్తున్న ఓ చికెన్ సెంటర్‌కు మొత్తం 23వేల రూ.లు జరిమానా విధించారు. చికెన్ సెంటర్‌లో ఎలాంటి శుభ్రత లేకుండా ప్రజలకు చికెన్ విక్రయిస్తుండడంతో పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బంది తనిఖీ చేపట్టారు. పూర్తిగా చికెన్ సెంటర్‌తో పాటు చుట్టు పక్కల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు సంబంధిత యజమానికి 20వేల రూ.లు జరిమానా వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో దుకాణాదారులు మీ దుకాణం చుట్టు పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవడంతో పాటు తప్పకుండా చెత్త బుట్టను వినియోగించాలని సూచించారు. చెత్త పరిసర ప్రాంతంలో వేయకుండా బుట్టలో వేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసిల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటే అగ్గి రాజేస్తం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** తెలంగాణ రాష్ట్రంలో బిసిలమంతా గత 22 నెలలుగా పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని కోరుతూ బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ ఆద్వర్యంలో బిసి సంక్షేమ, అనుబంధ సంఘ నాయకులు స్థానిక కోర్టు చౌరస్తాలోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ 42 శాతం బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బిసిలకు ఇచ్చే రిజర్వేషన్లు బిక్ష కాదని పేర్కొన్నారు. రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ఇలాంటి సమయంలో బిసిలను 42 శాతం రిజర్వేషన్లు రక్షించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమానికి పూనుకోవాల్సిన అవసరముందన్నారు. రెడ్డి సంఘం వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ రాష్ట్ర హైకోర్టులో విచారణ నేపధ్మయంలో అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుని బిసి జాతిని అవమానిస్తూ రావాల్సిన రాజ్యాంగబద్దమైన వాటాను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర ప్రచార కర్త జివిస్ ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ కాయతోజు బ్రహ్మాచారి, గంగిపెల్లి అరుణ, దేవరకొండ సంతోషిని, బోయిని ప్రశాంత్, బియ్యం తిరుపతి తదితరులున్నారు.

## విద్యార్థులపై దాడి చేసిన ఎబివిపి నాయకులను అరెస్టు చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** హైదరాబాదులోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ(ఇఫ్ఎల్‌యు) విద్యార్థి సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన పాలస్తీనా ఐక్యత కార్యక్రమంపై ఏబివిపి దాడి చేసి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో జిల్లా కార్యాలయం మంకమ్మతోటలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దాడికి నాయకత్వం వహించిన ఏబివిపి కార్యకర్తలపై పోలీసులు, అధికార యంత్రాంగం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దాడి చేసిన ఏబివిపి నాయకులను వదిలేసి విద్యార్థులను అరెస్టు చేసే ప్రయత్నం చేశారని, ఈ దాడికి నాయకత్వం వహించిన ఏబివిపి కార్యకర్తలను రక్షించే పనిని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల ద్వారా చేపడుతోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్రాయెల్‌కు మద్దతు ఇస్తోందా? లేక కాంగ్రెస్ దేశవ్యాప్తంగా సంఘ్‌పరివార్‌లాగే సయోనిస్టు ఇస్రాయెల్ వైఖరినే అనుసరిస్తోందా? అనే దానిపై కాంగ్రెస్ నాయకత్వం స్పష్టతనివ్వాలన్నారు. దాడికి నాయకత్వం వహించిన వారిపై తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై క్రూరంగా దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న క్యాంపస్‌లలో, వీధుల్లో పాలస్తీనా సయోనిస్టు ఇస్రాయెల్ చేస్తున్న మారణహోమాలను వ్యతిరేకిస్తుందన్నారు. క్యాంపస్ నుంచి విధ్యార్థిని అరెస్టు చేసి రహస్యంగా ఎక్కడో దాచి పెట్టి ఆచూకీ తెలుపకుండా పోలీసులు వ్యవహరించడం దారుణమన్నారు. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థి వివరాలను పోలీసులు తెలుపాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 40వ సారి రక్తదానం చేసిన సామాజిక కార్యకర్త నరేష్



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సోషల్ ఆక్టివిస్ట్, బ్లడ్ డొనేషన్ మోటివేటర్ చొప్పదండి లయన్స్‌క్లబ్ సభ్యుడు గొల్లపల్లి నరేష్ తన పుట్టిన రోజు సంధర్భంగా హైదరాబాదు చిరంజీవి బ్లడ్ బ్యాంకులో అరుదైన తన బి నెగిటివ్ రక్తాన్ని 40వ సారి దానం చేశారు. గత పది సంవత్సరాలుగా అత్యవసర సమయంలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడుతున్నందుకు చాలా సంతోకరమని నరేష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, వివిధ శుభకార్యాల రోజుల్లో రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డు బ్లడ్ డోనార్ డా.సంపత్ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత చైర్మన్ అండ్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు పాల్గొని గొల్లపల్లి నరేష్ చేస్తున్న రక్తదాన సేవలను అభినందించారు.

## ఐద్య అగ్రిక్రాప్ సైన్సెస్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్‌లోని శ్రీమహేశ్వర అగ్రిమాల్‌లో ఐద్య అగ్రి క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారి నూతన ఉత్పత్తులను రైతుల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అత్యుత్తమ నాణ్యమైన పురుగు మందులను రైతులకు అందించడమే కంపెనీ లక్ష్యమని పేర్కొన్నారు. తమ ఉత్పత్తులు పంటల రక్షణతో పాటు అధిక దిగుబడులు సాధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో రైతులు, స్థానిక డీలర్ వాసు, సౌత్ ఇండియా బిజినెస్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎం శ్రీనివాస్, సీనియర్ ఆర్ఎం రవీందర్, ఏఆర్ఎం రావుల సతీష్, తెలంగాణ ప్రాంతంలోని కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సామాన్యులకు ఒక న్యాయం.. మంత్రికి ఒక న్యాయమా?

**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యులకు ఒక న్యాయం.. మంత్రికి మరో న్యాయమా.. అంటూ.. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తోటి మంత్రి దళితుడైన అట్లూరి లక్ష్మ ణ్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాని పట్టుకొని దేశమంతా తిరుగుతుంటే తెలంగాణ లో రాష్ట్ర మంత్రిగా ఉన్న దళిత నేత అట్లూరి లక్ష్మ ణ్ కుమార్ కి విలువ లేకుండా పోయిందన్నారు. మంత్రి పరిస్థితే ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మంత్రి అడ్లూరిపై పొన్నం చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు ఎందుకు స్పందించడం లేదో ఈ ప్రాంత దళిత సోదరులు అర్థం చేసుకోవాలని; పొన్నం ప్రభాకర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని,రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ (ఇంచార్జ్) గా సరిత బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థలో (సెక్రెటరీ) గా పనిచేస్తున్న శ్రీమతి సరితకు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ హైదరాబాద్ వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు మేరకు పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ (ఇంచార్జ్) సెక్రటరీగా బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు.

# రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7 న తేదీ రోజున జరిగిన జూనియర్ నెట్ బాల్ పోటీలలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు కే. తనీష్ (9వ తరగతి), జి. సాయి చరణ్ రెడ్డి,ఈ. జశ్వంత్ రావు (8వ తరగతి) సత్తా చాటారు.ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల ను అభినందించి క్రీడల పట్ల ఆసక్తి ,నైపుణ్యాలు ఉన్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి లో పాల్గొనే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి గారు, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేశారు.




## రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే ఆందోళనలు తప్పవు

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ హెచ్చరించారు. పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. దర్శనాలు నిలిపితే బీజేపీ పక్షాన తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని, వేములవాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాండ్లు, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి,కట్కూరి శ్రీనివాస్, రేగుల రాజకుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ, నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్ పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యూనియన్‌లో నిర్మల్‌కు కీలక పదవులు..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిజామాబాద్ లో సెప్టెంబర్ 27న జరిగిన రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ హమాలీ,దాడువాయి,స్వీపర్,చాట వర్కర్స్ యూనియన్ 2వ మహాసభలో నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో నిర్మల్ జిల్లాకు చెందిన నాయకులకు కీలక పదవులు దక్కాయి. ఈ సందర్భంగా కామ్రేడ్ ఎస్. విలస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అలాగే, నిర్మల్ జిల్లా నుండి కామ్రేడ్ భంసాడే శివాజీ(బైంసా), రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కామ్రేడ్ ముత్యం (నిర్మల్), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నాయకత్వం చేపట్టిన వీరికి నిర్మల్ జిల్లా ఏఐటీయూసీ సమితి తరుపున, అలాగే నిర్మల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ హమాలీ, దాడువాయి, చాట, స్వీపర్ కార్మికుల తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ అంటేనే మోసం



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కాంగ్రెస్ అంటేనే మోసం అని, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వంచించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం రాత్రి అంతర్గాం మండలం ఆకెనపల్లి,విస్సంపేట,పోట్యాల, మద్దిర్యాల గ్రామాల్లో కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రత్యేకంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామీలను అమలు పర్చడం లేదని, ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమం లో కౌశిక హరి, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కొల సంతోష్ గౌడ్, సందేల దివ్య, మల్లయ్య, నారాయణదాసు మారుతి, బండారి ప్రవీన్, మెండె రమేష్, రమణయ్య, ముదాం తిరుపతి, గాలెంకి ప్రసాద్, తోడిశెట్టి సాగర్, బొంద్ల అశోక్, రాజేష్,పాల్గొన్నారు.

## నాణ్యత లోపంతో రోడ్లు నిర్మించిన కాంట్రాక్టర్‌ను బ్లాక్లిస్టులో పెట్టాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో లక్ష్మీ నగర్ మరియు కళ్యాణ్ నగర్ ఏరియాలో రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు స్థానిక కాంట్రాక్టర్లను కాదని హైదరాబాద్ కు చెందిన సుధాకర్ ఇన్ఫ్రా కంపెనీ రోడ్ల నిర్మాణ బాధ్యతలు కేటాయించడం జరిగిందనీ సదరు కంపెనీ రోడ్లు నిర్మించిన రెండు నెలల్లోనే నాణ్యత లోపం వల్ల రోడ్లపై పూర్తిగా కంకర తేలిపోయి కనబడుతుందని, ఇంతటి నాణ్యత లోపంతో నిర్లక్ష్యంగా రోడ్ల నిర్మించిన సదరు కాంట్రాక్టర్ పై చీటింగ్ కేసు నమోదు చేయడంతో పాటు వారిని బ్లాక్లిస్టులో పెట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్వాపూర్ సూర్య డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి సుమారు రెండు కోట్ల రూపాయల పనులు ఈ కంపెనీకి కేటాయిస్తే దూరాతకు పోయి నాణ్యత లోపంతో నిర్మించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. కార్పొరేషన్ కమిషనర్ జిల్లా కలెక్టర్ క్వాలిటీ కంట్రోల్ రిపోర్టు చెక్ చేయడంతో పాటు ప్రత్యక్షంగా ఈ రోడ్లను సందర్శించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు వెంటనే బిల్లులు చెల్లించకుండా నిలిపివేయాలని వారు కోరారు. రోడ్ల నిర్మాణ సమయంలో పర్యవేక్షించాల్సిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు గాడిద పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు? కార్పొరేషన్ ప్రాంతంలో అనేక మంది కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ స్థానిక కాంట్రాక్టర్లను కాదని బయటి కాంట్రాక్టర్కు పనులు అప్పజెప్పితే రోడ్లను అస్తవ్యస్తంగా నిర్మాణం చేయడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన ఎమ్మెల్యే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.

## మద్యం దుకాణాల కేటాయింపునకు దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** తెలంగాణ రాష్ట్ర మద్య నిషేధ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 202527 సంవత్సరాలకు రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ విడుదల చేయబడిందని పెద్దపల్లి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు రూ. 3,00,000/ (నాన్ రిఫండబుల్) దరఖాస్తు రుసుముతో జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్, పెద్దపల్లి వద్ద తమ దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తు చేసుకునే వారికి కనీస వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. ఒక్క వ్యక్తి ఎన్ని మద్యం దుకాణాల కైన వేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. దరఖాస్తుతో మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు,లేదా పాన్ కార్డు విద్యా ధ్రువీకరణలు,కుల ధృవీకరణ పత్రం లేదా సెల్ఫ్ డిక్లరేషన్ ధరకాస్తు (గౌడ/ఎస్.సి) కలిగి ఉండాలని తెలిపారు. రెండేళ్ల కాలానికి లైసెన్స్‌లు 01–12–2025 నుంచి 30–11–2027 వరకు అమలులో ఉంటాయి. దరఖాస్తులు 26 092025 నుండి 18–10–2025 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడతాయి. మద్యం షాపు దక్కించుకున్న వ్యక్తి 15/11/2025 వరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు కార్యాలయంలో అందించాలని, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ ప్రాం గణం, ఎల్ఐసి భవనం ఎదురుగా, పెద్దపల్లి వద్ద ద ర ఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://tgbcl.telangana.gov.in/ts/index.php/site/loginను లేదా వివరాలకు డిపిఈవో 8712658814, ఎస్‌హెచ్‌ఓ పెద్దపల్లి 8712658817, ఎస్‌హెచ్‌ఓ రామగుండం 8712658818, ఎస్‌హెచ్‌ఓ సుల్తానాబాద్ 8712658819, ఎస్‌హెచ్‌ఓ మంథని... 8712658820 నెంబర్లలోసంప్రదించాలని, కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అక్టోబర్ 18 తేదీలలోపు అప్లై చేయాలని, చివరి రోజు రద్దీ ఎక్కువగా ఉంటుందని, తమ దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా సమర్పించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా డి యస్ ఏ స్టేడియంలో జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి చంద్ర మహీధర్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తగురం తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్ మరియు ప్రధానోపాధ్యాయులు హకీమ్ ఖాన్ విద్యార్థిని అభినందించారు.

## బ్రహ్మపుత్ర నదిలో అమ్మవారి నిమజ్జనం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** దేవిశరన్నవ రాత్రులు పురస్కరించుకుని మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన సూర్య తేజ యూత్ అసోసియేషన్ 20 వ వార్షికోత్సవం పూర్తిచేసుకున్నారు.మంగళవారం అస్సాం గౌహతిలోని కామక్యదేవి టెంపుల్ శక్తిపీఠం వద్ద బ్రహ్మపుత్ర నదిఒడ్డున దుర్గా అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా పూర్తి చేసుకున్నారు.అనంతరం నేపాల్‌లోని పశుపతినాథ్ గుడి, బీహార్‌లో గయా,ప్రయాగ రాజ్,కాశీ,అయోధ్య మీదుగా మళ్ళీ ఎల్లారెడ్డిపేట మండలం నారయణపూర్‌కు చేరుకుంటామని ప్రజాపక్షం ప్రతినిధితో మాట్లాడారు.గ్రామం నుండి పన్నెండు మంది అమ్మవారి భక్తులు నిమజ్జనానికి వెళ్ళి తిరుగుముఖం పడుతున్నామని మీడియాతో బొల్లంశ్రీనివాస్ తెలిపారు.

## మానసిక ఒత్తిడికి గురికావద్దు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** విద్యార్థిని విద్యార్థులు మానసిక ఒత్తిళ్ళకు లోను కావద్దని సిరిసిల్లా జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు.బుధవారం జూనియర్ కళాశాల జాతీయ సేవపథకం అధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా లోక్ అధాలత్ మెంబర్ చింతోజు భాస్కర్,ఎల్లారెడ్డిపేట ఎస్సైరాహుల్ రెడ్డి,ప్రముఖసైకియాట్రిస్టు డాక్టర్ ప్రవీణ్,కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి ఉన్నారు.
అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు దురవాట్లకు లోనుకావద్దని అన్నారు.అనవసరంగా కేసులపాలు కావద్దని మంచి భవిష్యత్‌ను ఏర్పరుచుకోవాలని ఆమె అన్నారు.డిప్రెషన్, యాంగ్జైటి, మానసిక ఒత్తిళ్ళకు గురికావద్దని ప్ర ముఖసైకియాట్రిస్టు ప్రవీణ్‌కుమార్ అన్నారు.చట్టాలను ఉల్లంఘించవద్దని విద్యార్థిదశలో చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్‌రెడ్డి సూచించారు.మానసిక ఒత్తిడికి గురైతే 14416 కు ఫోన్ చేయాలని సైకియాట్రిస్టు అన్నారు.గంజాయికి బానిస కావద్దని ఏమైన ఉంటే 100 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు అన్నారు. వ్యక్తిగతంగా సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలని కోరారు. విద్యార్థులకు మంచి భవిష్యత్‌పై దిశానిర్దేశం చేశారు. సైబర్‌నేరాల పట్ల 1930కు సమాచారం ఇవ్వాలన్నా రు. కార్యక్రమంలో లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ క్రీడా మైదానంలో నిర్వహించిన జిల్లా లెవెల్ అండర్ 17 కబడ్డీ పోటీలు నిర్వహించారు .ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన ,విద్యార్థులు ప్రతిభ కనబరచి ప్రథమ బహుమతి సాధించారని మండల విద్యాధికారి రాజన్న పేర్కొన్నారు .కబడ్డీ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ,ప్రేక్షకుల కబడ్డీ అభిమానుల హృదయాలను గెలుచుకొని మండల విద్యార్థులు మొదటి స్థానంలో నిలబడటంతో మండల విద్యాధికారి రాజన్న ,ప్రధానోపాధ్యాయులు ,పిటి ఉపాధ్యాయులు,అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**ప్రజాపక్షం /మల్లాపూర్:** పార్టీ కోసం పరితపిస్తూ పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు నిరంతరం అండగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు ఆలేపు నరేష్ మహేష్ ల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శరత్, వివిధ నాయకులు,తదితరులు ఉన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ దత్తాత్రి, ఐకేపీ ఎపిఎం రాజేందర్ లు బుధవారం ప్రారంభించారు. మండలంలోని ఎడపల్లి, మంగళ్‌పహాడ్, ధర్మారం, ఒడ్డేపల్లి, దుబ్బాతండా, జమ్లం తదితర గ్రామాల్లో ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, సోసైటీల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. ఏ గ్రేడ్ మద్దతు ధర రూ. 2389, సాధారణం రకం రూ. 2369 లు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ రూ. 500 ఇస్తారని తహసీల్దార్, ఎపిఎంలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీలు, మహిళా సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## సుప్రీం సిజె పై దాడిని నిరసిస్తూ మోర్తాడ్‌లో ధర్నా, రాస్తారోకో

**ప్రజాపక్షం/మోర్తాడ్:** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గావాయి పై సుప్రీం కోర్టులోని బూటు విసిరిన ఘటనను మోర్తాడ్ మండల అంబేద్కర్ యువజన సంఘాలు ఖండించాయి. ఒక మతవాద టెర్రరిస్ట్ లాయర్ రాకేష్ కిషోర్ తన బూటుతో దాడి చేయడం జరిగిందని ఈ ఘటనను నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం మండల అంబద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సంఘం నాయకుడు మల్లూరి రాజారాం మాట్లాడారు. అనంతరం మోర్తాడ్ తహసీల్దార్ కార్యాలయంలో మేమోరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి అనేక మంది అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బహిరంగంగా గంజాయి సేవిస్తున్న నలుగురు యువకుల అరెస్ట్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామానికి చెందిన నలుగురు యువకులు బహిరంగ ప్రదేశంలో గంజాయి తాగుతూ పట్టుబడ్డారు. వీరిని పోలీసులు అరెస్టు చేశారు. వారిని పరీక్షించగా డ్రగ్ డిటెక్షన్ కిట్లలో పాజిటివ్‌గా తేలింది. పోలీసులు తెలిపిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం ఎస్సై రమ తమ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, జాన్కంపేట్ శివారులోని రైతు వేదిక పక్కన ఉన్న బహిరంగ ప్రదేశంలో నలుగురు వ్యక్తులు గంజాయి తాగుతున్నారని సమాచారం అందింది. వెంటనే ఎస్సై తమ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులను చూసి ఆ నలుగురు వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు.
వారి వద్ద నుంచి గంజాయి యొక్క ఘాటైన వాసన వస్తున్నట్లు గమనించి తాత్కాలిక డ్రగ్ డిటెక్షన్ కిట్లతో నిందితులకు పరీక్షలు నిర్వహించారు. ఈ మూత్ర పరీక్షల్లో ఫలితం పాజిటివ్‌గా వచ్చింది. తమ విచారణలో పట్టుబడిన నలుగురు యువకులు సిగరెట్లలో గంజాయి నింపి తాగామని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.
ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జాన్కంపేట్ పరిసరా ప్రాంతాలలో గంజాయి వినియోగంపై అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు మరింత నిఘా పెరుగుతుందని పోలీసులు తెలిపారు.

## జిఎం ఆఫీస్ ముందు ధర్నా

**ప్రజాపక్షం/రామగిరి:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లించకుండా సింగరేణి యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా రామగుండం ఆర్జీ, 3 ఏరియా జిఎంఆర్ ఆఫీస్ ముందు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పటేల్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఆర్జీ 3 లో సుమారు పదిగేను డిపార్ట్మెంట్స్ లో నేటికీ కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన 5500 రూపాయలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్నటువంటి యాజమాన్య వైఖరికి నిరసనగా ధర్నా చేయడం జరిగిందని ప్రధానంగా కార్మికుల యొక్క వివరాలు సేకరించడంలో అదేవిధంగా సేకరించబడ్డ వివరాలను ఫైనల్ చేయడంలో ఫైనల్ చేయబడ్డ కార్మికుల యొక్క డబ్బులు కాంట్రాక్టర్లకు జమ చేయడంలో జమ చేయబడ్డ కాంట్రాక్టర్లు డబ్బులు ఇవ్వకపోతే వారిని అడిగే విధంగా యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో ఈ విషయం ఉన్నతాధికార దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదనీ కాబట్టి తెలంగాణలో అతిపెద్ద పండుగలైన బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా కార్మికులకు వేతనాలు లేక ఏదో ప్రకటించినటువంటి లాభాల వాటా రాక పండుగ పూట కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడ్డది అయినా అధికారులు చలనం లేదని ఇప్పటికైనా యాజమాన్యం రెండు రోజుల్లో ఈ కార్మికులకు రావలసిన 5,500 వెంటనే వారి ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కొన్ని సెక్షన్లు కార్మికుల యొక్క వివరాలు పంపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ఒత్తిడి తీసుకువచ్చి అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిఎం సుధాకర్ రావు కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో పి. రాజనర్సు, ఓదేలు ,సది, లింగన్న, మొండన్న, సంపత్, అజయ్ విజయ, రాధ,తదితరులు పాల్గొన్నారు.



## సమాజానికి చేసే సేవలు మన వ్యక్తిత్వానికి పునాదులు

**ప్రజాపక్షం/రామగిరి :** సమాజానికి చేసే సేవలు, మనశ్శాంతికి మరియు మన వ్యక్తిత్వానికి పునాదులవుతాయని మాజీ జెడ్పిటిసి క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమరెడ్డి అన్నారు.వ్యక్తిగత సేవ కార్యక్రమ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ 320జి గవర్నర్ లయన్ కోదండరాం సింహరాజు గారి పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు బుధవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యకలాపాలకు ప్రాధాన్యతనిచ్చే ఒక ప్రత్యేక దినోత్సవం పుష్కరించుకొని లయన్స్ క్లబ్‌లు "We Serve" అనే నినాదంతో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుంది.లైన్స్ క్లబ్ సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తూ పేదవారికి అవసరమైన సమయంలో ప్రజలతో కలిసి ఉండేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. సేవ చేయడం ద్వారా మన గ్రామంలో, సంఘంలో చిన్న చిన్న మార్పులు తీసుకురావచ్చు అనేందుకు ఈ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం అందుకు నిదర్శనం అని తెలిపారు ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం తోటి వారికి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ LCIF కో ఆర్డినేటర్ మొల్మూరి శ్రీనివాస్, ఆది అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.



## పదవుల కోసం పాకులాట.. పైరవీల జోరు...

**ప్రజాపక్షం/నందిపేట్:** త్వరలో జరగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో పోటీ చేసేందుకు ఆయా పార్టీల నాయకులు పైరవీలు ప్రారంభించారు. నాకు పదవి నాకు పదవి కావాలి అంటు పోటీదారులు పాకులాడటం మొదలైంది. ఈ ఎన్నికలలో బిజెపి తన సత్తా చాటాలని కేంద్రం అమలు చేస్తున్న పథకాల గురించి గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అధినాయకులు మీటింగులు పెట్టి నాయకులను, కార్యకర్తలను చైతన్య పరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రచారం చేస్తున్నారు. పదవుల కోసం నాయకులు రాష్ట్ర రాజధానికి తరలి వచ్చిన నాయకుడితో అధిష్ఠానం మెప్పు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభావం అంతగా లేకున్న గ్రామాలు తిరిగి పోటీదారులు ఎంపిక చేస్తుంది. కొందరు ఈ ఎన్నికలలో అవకాశం దొరక్క పోతే సర్పంచ్ పదవి ఇవ్వాలని ముందే మాట్లాడుకుంటున్నారు. మరికొందరు సీనియర్, జూనియర్ అంటు పోటీపడుతున్నారు. తమకే అవకాశం ఇవ్వాలని, మళ్లీ ఈ రిజర్వేషన్లు రావని తమకే ప్రాధాన్యత ఇవ్వాలని పైరవీల జోరు పెంచుతున్నారు. నందిపేట్ మండలంలో 15 ఎంపిటిసిలు ఉన్నాయి. జడ్పిటిసి ఒక్కరు రంగంలో ఉన్నారు.




## నేటి నుండి జెడ్‌పిటిసి, ఎంపిటిసిలకు నామినేషన్‌ల స్వీకరణ

**ప్రజాపక్షం/రామగిరి:** రామగిరి మండలంలో జెడ్పిటిసి , మరియు 11 ఎంపీటీసీ లకు గురువారం నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఎంపీడీవో బద్రి శైలజ రాణి ఒక ప్రకటనలు తెలిపారు. 11 ఎంపీటీసీ ల నామినేషన్ల స్వీకరణ కోసం మండలంలో నాలుగు క్లస్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో సుందిళ్ల, పన్నూర్ ,బేగంపేట్ లధనపూర్, గ్రామ పంచాయతీలలో నాలుగు క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జడ్పిటిసి నామినేషన్ కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో (పాత కస్తూర్బా) లో నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. పన్నూరు క్లస్టర్ లో, కల్వచర్ల, రత్నాపూర్, పన్నూరు ఎంపీటీసీలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని అలాగే లదనపూర్ క్లస్టర్లో బుధవారం పేట,లదనపూర్ ఎంపీటీసీలు నామినేషన్లు స్వీకరించడం, అలాగే బేగంపేట్ క్లస్టర్లో నాగ పెల్లి ,బేగంపేట్ ఎంపీటీసీలకు నామినేషన్లు స్వీకరించడం అలాగే సుందిళ్ల క్లస్టర్లు లో జల్లారం, సుందిళ్ల ఎంపిటి లకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మూడు రోజులపాటు ఈ నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. నామినేషన్లు మండల స్పెషల్ ఆఫీసర్/ ఆర్వో, శ్రీనాథ్ నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

## సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తిపై దాడి దుర్మార్గపు చర్య




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి దుర్మార్గపు చర్య అని దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అత్యున్నత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడాన్ని తాము తీవ్రంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బంగారు సాయిలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై బూటుతో దాడి జరిపిన మతోన్మాద రాకేష్ కిషోర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఈ సంఘటనను మొదట ఖండించాలని దళిత సోషల్ వర్కర్, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బంగారు సాయిలు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్గవాయిపై దాడి జరిపిన వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించి మరల ఎవరు ఇలాంటి ఘటనకు పాల్పడకుండా చూసేలా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హుస్సేన్, రవి, అశోక్, సోనీ, పాల్గొన్నారు.

## ఘనంగా కొమురంబీమ్ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని చేపూర్ గ్రామంలోని ఆదివాసుల ఆరాధ్యదైవం గోండుపులి జల్, జంగిల్, జమీన్, ఆదివాసులకే చెందాలని పోరాడిన కొమురం భీమ్ విగ్రహానికి 85 వర్ధంతి సందర్భంగా గ్రామ ఆదివాసం నాయకపోడ్ సంఘ అధ్యక్షులు మీసుగు ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించి గౌతమ్, నాగరాజు మాట్లాడారు. ఆదివాసుల ఆరాధ్య దైవం భూమి, నీరు, అడవి కోసం పోరాడి అడవిపై హక్కులు మాకే చెందాలని నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులు బారిన కొమురం భీం వర్ధంతిని మా ఆదివాసులు ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో గిరీష్,గంగాధర్, సాగర్, సురేష్, ప్రసాద్, ధర్మరాజు పాల్గొన్నారు

## ఘనంగా బేటీ జన్మోత్సవ్

**ప్రజాపక్షం/భీమ్‌గల్:** ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో పోషణమాసం బేటీ జన్మోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు సీడీపీఓ స్వర్ణలత తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సంధ్యకు కిట్టు అందజేశామన్నారు. చిన్నపిల్లలకు సంబంధించిన ఆడుకోవటానికి గిలక, డైపర్, టవర్, డ్రెస్, చిన్నవస్తువులు ఉన్నాయని, పుట్టిన ప్రతి ఆడపిల్లకు అందజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సరస్వతి, జ్ఞానేశ్వరి, విజయ, అనురాధ, గౌతమి, రాజమణి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు సిబ్బంది సన్నద్ధం




**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు సమగ్ర శిక్షణ కార్యక్రమం బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సిర్పూర్ (టి) లోని రైతు వేదికలో నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ వీరశంకర్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు, అలాగే ప్రాదేశిక (జడ్పిటిసి, ఎంపిటిసి) ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనల ప్రకారం ఎలా నిర్వహించాలనే అంశంపై ప్రెసిడింగ్ అధికారులకు వివరించారు. పోలింగ్ ప్రక్రియ, బ్యాలెట్ పేపర్ల వినియోగం, ఓట్ల లెక్కింపు వంటి కీలక అంశాలపై స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి వేణుగోపాల్ రావు తో పాటు, ప్రెసిడింగ్ అధికారులు (పిఒలు), అసిస్టెంట్ ప్రెసిడింగ్ అధికారులు (ఎపిఒలు) పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట్ :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విధివిధానాలపై పెంచికలపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పిఒ, ఎపిఒలకు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నిర్వహించాల్సిన విధివిధానాలు, బాధ్యతలపై పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఒటి రమేష్, పిఒలు యాదగిరి, రాకేష్ తో పాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకర గుంతలు పూడ్చిన ఎస్ఐ, సిబ్బంది



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ మండలం పెద్దవాగు సమీపంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన కాగజ్‌నగర్ రూరల్ ఎస్ఐ సందీప్ కుమార్ బుధవారం తన సిబ్బందితో కలిసి రహదారిపై ఉన్న గుంతలను కంకర, ఇసుక, సిమెంటుతో పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానికులు, వాహనదారులు ఎస్ఐ సందీప్ కుమార్, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. .

## నిరుద్యోగ యువతకు సింగరేణిలో వోల్వో శిక్షణ



**ప్రజాపక్షం /శ్రీరాంపూర్ :** నిరుద్యోగ యువతకు, ముఖ్యంగా సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల ప్రజలు, భూనిర్వాసితులకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వోల్వో శిక్షణా కార్యక్రమం ఒక సువర్ణావకాశమని శ్రీరాంపూర్ జిఎం ఎం. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు అక్టోబరు 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరాశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువత మంచి భవిష్యత్తు పొందాలని ఆకాంక్షించారు.

## సిజెఐపై దాడి ప్రయత్నం రాజ్యాంగంపై దాడే



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)పై దాడి చేసేందుకు యత్నించడం దేశ అత్యున్నత న్యాయస్థానంపై, రాజ్యాంగంపై జరిగిన దాడిగా డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న అభివర్ణించారు. వెంటనే నిందితుడిని నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దేవి పోచన్న మాట్లాడుతూ సిజెఐపై దాడిని సనాతన ధర్మంతో ముడిపెట్టడం దివాలాకోరు రాజకీయమన్నారు. హింసను ఏ ధర్మం అంగీకరించదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక సనాతన ధర్మం పేరుతో దాడులు, బెదిరింపులు పెరిగాయని, ఈ పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు సహించరని, మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మల్లయ్య, బిసి మేధావుల ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ కొండయ్య, బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు రాజేశం, తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు సంఘం గౌరవ అధ్యక్షులు సత్యం, ప్రజాసంఘాల నాయకులు సత్యనారాయణ, లక్ష్మణ్, కైలాసం, ఇబ్రహీం, షబ్బీర్ పాషా, రాహుఫ్, యోసేపు, రామ్ సాగర్, కిష్టయ్య, సూరమళ్ళ రామచందర్, ప్రకాష్, జైపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవా సమితి దాతృత్వం



**ప్రజాపక్షం/మందమర్రి :** ఆటో కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో గుండెపోటుతో ఏడునెలల క్రితం మృతిచెందిన మారేపెల్లి నాగరాజు కుటుంబానికి బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేసి కుటుంబానికి అండగా నిలిచారు. బియ్యాల ప్రవీణ్ కుమార్, శ్రావణి దంపతులు తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా నాగరాజు కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏదులపురం రాజు, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, నందిపాటి రవి, పిట్టల రవీందర్, దుర్గాప్రసాద్, దాత నేరేటి శ్రీశైలం పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం చేపట్టాలి



**ప్రజాపక్షం/ నస్పూర్ :** శ్రీరాంపూర్లోని 6వ డివిజన్ (17వ వార్డు)లో కటిక దుకాణం నుండి పోచమ్మ గుడి వరకు పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును తక్షణమే నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ మేకల దాసు కోరారు. శిథిలమైన రోడ్డు కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ సంపత్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లతో పాదచారులు, వాహనదారులు ప్రతిరోజూ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో మురుగునీటితో నిండిపోయి రహదారి పూర్తిగా చెదిరిపోయిందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రజల అవసరాన్ని, రోడ్డు ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని కోరుతున్నాం అని తెలిపారు. కమిషనర్ సంపత్‌కుమార్ ప్రజల సమస్యలను పరిశీలించి, రోడ్డు మరమ్మతుల కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ హామీలు అబద్ధం : విజిత్ కుమార్



**ప్రజాపక్షం/ హాజీపూర్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అబద్ధమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అన్నారు. మంచిర్యాల నియోజకవర్గం హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో బుధవారం కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ హామీలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా మోసం చేసిన పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డు నిజమని, కాంగ్రెస్ గ్యారంటీలు అబద్ధమని, ప్రజలందరూ నిజం వైపు నిలబడి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ గెలవాలని, కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో హాజీపూర్ మాజీ వైస్ ఎంపిపి మందపల్లి శ్రీనివాస్, పెద్దంపేట మాజీ ఎంపిటిసి జాడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్షిత్, వర్షిణీలకు సన్మానం



**ప్రజాపక్షం/జన్నారం :** ఈ టివి ప్లస్ చానల్‌లో దసరా సందర్భంగా ప్రసారమైన డి 20 డ్యాన్స్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన జన్నారం గ్రామానికి చెందిన యశోద మొక్షిత్, వర్షిణీలను బుధవారం జన్నారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో భారత విశ్వకర్మ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శీరాముల గంగాధర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్షిత్, వర్షిణీలు తమ నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో యశోద గురువయ్య, శ్రీరాముల వెంకటేష్, వేయికండ్ల రవి, లక్ష్మి నర్సయ్య, శ్రీనివాస్, రమేష్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ :** కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి శ్రీ కొత్తపల్లి వెంకట లక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ అండగా నిలుస్తోందని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, డాక్టర్ కొత్తపల్లి అనిత తెలిపారు. ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఆపరేషన్లకు ఎంపికైన 19 మందిని బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి క్యాటరాక్ట్ శస్త్రచికిత్సల కోసం పంపించామని పేర్కొన్నారు. బుధవారం కిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రోగులకు రవాణా, భోజన సదుపాయాలు కల్పించామని, తొమ్మిదేళ్లుగా సొసైటీ ద్వారా వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆపరేషన్ చేయించుకున్న వారు మరికొందరిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య శిబిరం ఇంచార్జి గోపి, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం.. గర్భిణుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష



**ప్రజాపక్షం/పెంచికలపేట్:** గర్భిణీలకు పౌష్టికాహారం ఎంతో మేలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ దాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్వైజర్ హసీనా పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎల్లూరు గ్రామంలో పోషక మాసంపై అంగన్వాడీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గర్భిణీ మహిళలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం పేరిట దాడులు సహించేది లేదు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** దేశ అత్యున్నత న్యాయ స్థానం ''సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)పై దాడి చేయడానికి ప్రయత్నించడం సరికాదని, ఈ చర్యను సనాతన ధర్మంతో ముడిపెట్టడం దివాలా కోరు రాజకీయం అని నిర్మల్ జిల్లా సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండించింది. దాడికి ప్రయత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి భూక్యా రమేష్ మాట్లాడుతూ 'సనాతన ధర్మం పేరిట హింసను ప్రోత్సహించడం ఏ మతమూ ఒప్పుకోదు. బీజేపీ అధికారంలోకి వచ్చాకనే సనాతన ధర్మం పేరుతో దాడులు, బెదిరింపులు పెరిగాయన్నారు. సనాతన ధర్మం పేరుతో రాజకీయాలు చేస్తే ప్రజలు ఒప్పుకుంటారని భావించడం తప్పుడు ఉద్దేశ్యమన్నారు. సనాతన ధర్మం పేరిట దాడులు చేస్తే సహించేది లేదు'' అని హెచ్చరించారు. ఈ దాడి కేవలం న్యాయమూర్తిపై జరిగిన దాడి కాదని, రాజ్యాంగంపై,భావ వ్యక్తీకరణపై జరిగిన దాడి అని ఆయన అన్నారు. మరోసారి ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/ఖానపూర్ :** ఖానాపూర్ మండలంలోని సూర్జపూర్ గ్రామంలో పురాతన ఏకశిల లక్ష్మీ వెంకశ్వర స్వామి ఆలయ బహ్మోత్సవలు ఘనంగా నిర్వహించారు. పూజారి క్రతులలో వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి, కోటపల్లి అనిష్, కోటపల్లి నితీష్, ఆధ్వర్యంలో శేష హోమం పూర్ణహుతి, చక్ర తీర్థం, బలిహారం, అభిషేకార్చనలు నిర్వహించారు. రథోత్సవాన్ని గ్రామంలోని పలు వీధుల గుండా తింపి తిరిగి ఆలయ ప్రాగణంలోకి తీసుకురావడంతో గ్రామంలోని మహిళలు రథోత్సవానికి మంగళహారతులతో స్వాగతం పలికారు. బుధవారం నిర్వహించే కళ్యాణ నాగవెల్లి కార్యక్రమంతో బ్రహ్మోత్సవలు ముగుస్తాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాము నాయక్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## ఉచిత హోమియో వైద్యశిబిరానికి స్పందన



**ప్రజాపక్షం/దిలవర్‌పూర్ :** మండలంలోని సిర్గాపూర్ గ్రామంలో గురుడే రెడ్డి కాపు సంఘం భవనంలో బుధవారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి మండల ప్రజలకు రామంతపూర్, హైదరాబాద్ ప్రభుత్వ హోమియో వైద్య బృందం వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులకు పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మోహన్ దాల్, ప్రొఫెసర్ అనిల్ కుమార్, క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ రాంప్రసాద్, డిపిఎం శ్రావణ్ కుమార్, ఫార్మసిస్ట్ నర్సారెడ్డి, వైద్య బృందం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బైంసా :** ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన అన్న బహు సాటే స్టాచు కమిటీ సభ్యులు

## ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం





**ప్రజాపక్షం/ఖానాపూర్ :** స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. దస్తురాబాద్ మండల కేంద్రంలో బుధవారం బిఆర్ఎస్ నాయకలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీనే అన్నారు. ఆరు గ్యారెంటిలు, 420 హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటి ఇంటికి బాకీ కార్డు రూపంలో తీసికెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పేర్కొన్నారు.
**ముథోల్ :** ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి దుయ్యబట్టారు. బుధవారం మండలంలోని తరోడ గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డును అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గంగాధర్, అశోక్, ఎస్కే బాబు, గణపతి రాథోడ్, భూమారెడ్డి, గంగారెడ్డి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీని అడ్డుకోవాలి : రాంభూపాల్



**ప్రజాపక్షం/దిలావర్పూర్ :** ఓటు చోరీని అడ్డుకోవాలని పిసిసి జనరల్ సెక్రెటరీ రాంభూపాల్ అన్నారు. బుధవారం దిలావర్పూర్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ రాంభూపాల్‌తో కలిసి డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు ప్రసంగించారు. బీహార్ ఎన్నికలు ఉన్న సందర్భంలో ఎలక్షన్ కమిషన్ ఎటువంటి కారణాలు చెప్పకుండా అనేక ఓట్లు తొలగించిందని ఇది ముమ్మాటికీ పౌరుల హక్కులను హరించడమేనన్నారు. ఎలక్షన్ కమిషన్ అధికార పార్టీకి కొమ్ము కాస్తూ తన స్వయం ప్రతిపత్తి హోదాను కోల్పోయి వ్యవహరిస్తుందని తప్పుపట్టారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ బీమ్‌రెడ్డి, కాల్వ కదిలి ఆలయాల చైర్మన్‌లు అంగూర్ మహేందర్, నార్వాడి వెంకట్రావు, సాగర్ రెడ్డి ఉపాధ్యక్షుడు రమణ, దేవేందర్ రెడ్డి, అనిల్, పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నిమ్మ సాయన్న, గండి రామన్న ఆలయ చైర్మన్ భూరాజ్, నాయకులు,కట్కం రాజిరెడ్డి, నందముత్యం, ధన రవి, సప్పల రవి, దయాకర్, రాజు, నిమ్మ గణేష్ చందు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేసినా ఇబ్బందులు తప్పడం లేవు..



**ప్రజాపక్షం/ముథోల్ :** మండల కేంద్రంమైన ముథోల్ లోని బస్టాండ్ నుండి గాంధీ చౌక్ వరకు గత సంవత్సరం ఎన్ఆర్ ఈజీ ఎస్ 70 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్డు వేశారు.గత ఎన్నో ఏళ్లుగా ఇక్కగా రోడ్డు సరిగా లేకపోవడంతో ప్రజాప్రతినిధులను, అధికారులను ఎన్నో సార్లు వేడుకోగా ప్రజాభీష్టం మేరకు గత సంవత్సరం రోడ్డుకు మోక్షం కలిగింది. వర్షకాలంలో కోట్ గల్లి చెరువు కాలువ ద్వారా వచ్చే నీరంతా ఇక్కడి నుండే పోయేది. చెరువు కాలువ ద్వారా వచ్చే నీరు ఇరు వైపుల ఉండే డైనేజీలతో వెళ్ళక నీరంతా రోడ్డుపైనే పారుతూ రోడ్డు వెంబడి వెళ్ళే వాహనదారులకు, పాదచారులకు చాలా ఇబ్బంది కలుగుతోంది. వర్షం పడిన రోజు నుండి రెండు రోజుల వరకు నిరంతరంగా రోడ్డు పైనే నీరు పారుతోంది. కాలువ నుండి వచ్చే నీరు గతంలో పోలేరమ్మ చెరువుకు ఎలాంటి అవరోధం లేకుండా వెళ్ళేంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో డ్రైనేజీల ద్వారా నీరు వెల్లకపోవడానికి కారణమేందో మరి!మహాలక్ష్మి ఆలయం నుండి బస్టాండ్ వరకు ఇదే పరిస్థితి నెలకొంది. వర్షాకాలం ప్రారంభమైనప్పుడు నుండి రోడ్డుపై మోకాలి పై వరకు నీరు పారడం సర్వ సాధారణమైపోయింది. ఇన్ని రోజులు గడుస్తున్న నీరు రోడ్డుపై నిలవకుండా పరిష్కారం చూపకపోవడం ఏందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు సరిగా వేయకపోవడం దీనికి కారణమా,మరి డ్రైనేజీ వ్యవస్థ లోపమా దీనిని సరిదిద్దే అధికార యంత్రాంగం ఏం చేస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆదివాసుల కోసం పోరాడిన మన్యం వీరుడు కొమరం భీమ్



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండల కేంద్రంలో బుధవారం మన్యం వీరుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా స్థానిక కొమురం భీం చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ పడగల భూషణ్ మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్యుడు కొమురం భీం ఆదివాసుల కొరకై నిజం ప్రభుత్వంతో పోరాడి అసలు భాసరాని అలాంటి మహనీయుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సైలజ్ రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ మేస్రం బాలాజీ, కాంగ్రెస్ నాయకులు పడగల రాజు,కమలాకర్, ఆనంద్, జగదీష్, బీమ్ రావు, జంగు పటేల్, తదితరులు ఉన్నారు.

## దుర్గం సంతోష్ కుటుంబానికి ఎంఎల్‌సి దండే విఠల్ అండ



**ప్రజాపక్షం/ పెంచికలపేట్ :** మండలంలోని ఎల్లూరు గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబానికి బుధవారం ఎంఎల్సి దండే విఠల్ ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, నాలుగు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిరిపురం సదాశివ్, జాడి సంతోష్, అత్తహబెగ్, ఆశన్న, లాహంచు, బాపు, తిరుపతి, రాజన్న, శ్రీను, పొట్టే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై అవగాహన



**ప్రజాపక్షం/నిర్మల్ /సారంగాపూర్ :** వన్యప్రాణుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం సారంగాపూర్ మండలంలోని స్వర్ణలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప అటవీ క్షేత్రాధికారి ఎండి నజీర్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనూష, వెన్నెల, సుజాత, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ కంటి చూపు దినోత్సవం




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో రెండవ గురువారం రోజున ప్రపంచ కంటి చూపు దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఈ రోజు జిల్లా కేంద్రంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు నిర్వహించిన పాదయాత్ర లో డీసీసీ అధ్యక్షడు శ్రీహరి రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంబడి రాజేశ్వర్, సోమ భీమ్‌రెడ్డి, నాందేడపు చిన్ను, గంగ్రత్ ఈశ్వర్, ఎర్రవోతు రాజేందర్, కాలగిరి గంగారెడ్డి,కొట్టే శేఖర్,అడిదేల రాజేశ్వర్,పుప్పాల రాజేశ్వర్,ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు